### ఫ్లై ఓవర్లకు చిరునామా

# ఎల్‌బినగర్ నియోజకవర్గం

**-ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్.బి.నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆలేఖ్య టవర్స్ వద్ద నూతనంగా నిర్మించిన స్కై ఫ్లై ఓవర్ పనులను శుక్రవారం ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులచే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దాదావుగా స్కై ఫ్లై ఓవర్ పనులు పూర్తి కావడం జరిగింది అని తెలిపారు. గత ఎన్నికల సమయంలో పనులు కొంతమేర మందగించడం జరిగింది అని తెలిపారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో పనులు కావడం వల్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి స్కై ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే పూర్తి స్థాయిలో ట్రాఫిక్ సమస్యల పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఫ్లై ఓవర్లు మరెక్కడా లేవని తెలిపారు. ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం కల్పించాలని ఉద్దేశ్యంతో నియోజకవర్గ పరిధిలోని ప్రధాన ట్రాఫిక్ ఉన్న రహదారులు గుర్తించి అక్కడ ఫ్లై ఓవర్లు నిర్మించి ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరికొన్ని చోట్ల ఎక్కడెక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతున్నాయో గుర్తించి అక్కడ కూడా నూతన ఫ్లై ఓవర్లు నిర్మించడం జరుగుతుంది అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో జీ.హెచ్.ఎం.సీ.ప్రాజెక్ట్ అధికారులు దేవనంద్,రవీందర్ రాజు,పరమేష్,రోహిణి,కార్తిక్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చిరంజీవి,మధు సాగర్,కిరణ్,బంటి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### జవహర్‌నగర్‌ను

# పరిశుభ్రంగా ఉంచుదాం

- కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి
- అలాట్ భూముల జోలికి వస్తే కఠిన చర్యలు
- రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలి
- త్రాగునీటి సమస్యలు రాకుండా ఊడాలి
- అనుమతులు లేని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని నూతనంగా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం కార్పోరేషన్ కార్యలయంలో అన్ని శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కాలనీల్లో సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేయటానికి ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి చెప్పారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ స్థల నిర్మాణదారులకు ప్లాన్ తీసుకునేలా అవగహన కల్పించాలని తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో ఎక్కువగా అనధికార లే అవుట్లు ఎక్కువ ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజావసరాల కోసం అలాట్ అయిన భూములు కబ్జాలో ఉంటే కాపాడి చుట్టురా ఫెన్సింగ్ వేసి కాపాడాలని ఆదేశించారు. కార్యక్రమంలో శానిటేషన్, ఇంజనీరింగ్, రెవెన్యు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్ పనులు ప్రారంభం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని ముషీరాబాద్ డివిజన్ బ్రహ్మంగారి కమాన్ దగ్గర 88 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ కొండ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి యాదవ్, శ్రీధర్ చారి, శివ ముదిరాజ్, దీన్ దయాల్ రెడ్డి, టెంట్ హౌస్ సీను, శ్రీధర్ గౌడ్, నేత భాస్కర్, నర్సింగ్, గోరఖ్నాథ్, బలవంత రాజు, అడిక్మెట్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, రవి యాదవ్, జిహెచ్ఎంసి డి ఈ గీత మరియు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కేంద్రప్రభుత్వ కార్పొరేట్ ,మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా,దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్నిరాజ్యాంగాన్ని కాపాడుకోవాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. దేశ్యాప్త కార్మికుల సమ్మె,గ్రామీణ భారత్ బంద్‌కు సంఘీభవంగా ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ప్రజా సంఘాలు, వామపక్షపార్టీలు ధర్నా నిర్వహించాయి. అంతిమ ఎజెండా కష్టజీవుల సంక్షేమేనని ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. న్యాయం అందరికి అందాలని అన్నారు. చట్టాలు దోపిడీ నుండి కాపాడాలి అన్నారు. అబద్దాలు, మోసాలతో కూడిన ప్రభుత్వాలు కష్టజీవులకు న్యాయం చేయడం లేదన్నారు. ప్రజల్నినమ్మించి మోసం చేస్తున్నాయన్నారు. మతం పేరుతో రాజకీయాలు కన్పిస్తున్నాయన్నారు రైతులు చేస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. రైతులపై రబ్బరు బుల్లెట్లు తో పోలీలుసులు దాడి చేయడం సరికాదన్నారు. అసంఘటిత రంగాల్లో కార్మికుల పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల వెట్టి పోవాలన్నారు. మిగతా 2లో

# ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలి

**- డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటియుసి ధర్నా - ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ (ఎన్హెచ్ఎం)లో పనిచేయుచున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ నేడు ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో కోటిలోని డిహెచ్ కార్యాలయం లో ధర్నా నిర్వహించి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు ఎం నరసింహ మాట్లాడుతూ ... రాష్ట్రంలో అనేక విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న కిందిస్థాయి ఉద్యోగులు అయినటువంటి ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. వీరి క్రమబద్ధీకరణకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలో విడుదల చేసినటువంటి 510, 730 జీవోలలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని రాబోయే పి ఆర్ సి లో కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలని వారు కోరారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి రామారావు రాజేష్ కన్నా మాట్లాడుతూ... కార్మికులకు రావలసిన ఏడు నెలల పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల ఒకటవ తేదీన కాంట్రాక్టు కార్మికులందరికీ జీతాలు చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ను కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి బావు యాదవ్, నాయకులు సుమన్, నరసింహ, గుణవతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు ఐక్య పోరాటాలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** సమానత్వం,సోదరభావం , సోషలిజం భావజాలం ఉన్న రాజ్యాంగంకు భిన్నంగా కేంద్రంలో పాలన సాగుతుందన్నారు. జీఎస్టీలో కార్పొరేట్ సంస్థలు చెల్లించే పన్నులు 3శాతమేనని, మిగతా భారమంతే ప్రజలపైనే పడుతుందన్నారు. అవకాశాలు,రాయితీలు మాత్రం కార్పొరేట్ సంస్థలకే ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయని అన్నారు. జెండాలు ఎక్కువ అయి దూరం పెరుగుతుందని,ఎవరి గొంతును వారు విన్పించాలనే ప్రయిత్నంనేతలు చేస్తున్నారని ఐక్యపోరాటాల ద్వారానే సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయన్నారు. అసెంబ్లీలోకూడా దేశవ్యాప్త గ్రామీణబంద్‌కు ప్రభుత్వం సంఘీభావం తెలిపేలా కృషిచేసామన్నారు. ఐఎన్‌టీయూసీ,సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, ఎస్‌యూసీఐ, ఏఐటీయూ,టీఎన్‌టీయూ,బీఆర్‌టీయూ కార్మికసంఘాలు ఈ ధర్నాలో పాల్గొన్నాయి. పశ్యపద్మ,సీహెచ్ దశరథ,నిమ్మల నర్సింహులు, బాలమల్లేశ్, టీ.శంకర్,ఎం.కనకయ్య,కొమరయ్య,డి.జంగయ్మ,చంద్రయ్య,చిరంజీవి,సదానందం,యాదగిరి,స్వరూప,రవి,చలపతిరావు,టీఏపీఆర్‌పీఏ నేత ఉపాధ్యాయనేత మురహరి,అనుజోసెఫ్,వీ.దానకర్ణాచారి,ఎస్ఎల్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# సోమాజిగూడలోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అర్టిస్ట్రి షో రూమ్‌లో ఆకట్టుకున్న విరాజ్ రాయల్ పోల్కి షో



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అందం వుట్టిపడెలా... కళ్ళు చెదిరే డిజైనర్ బంగారు వజ్రాభరణాల ప్రదర్శన అదరహో అనిపించింది. రాజసం ఉట్టిపడాలే రూపొందించిన లేటేస్ట్ డిజైనర్ జువెలరీని ప్రారంభించారు మోడల్స్. సోమాజిగూడ లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆర్టిస్ట్రీ షోరూమ్ లో విరాజ్ రాయల్ పోల్కీ జువెలరీ షో ను ఆవిష్కరించారు. ఇప్పటి మోడ్రన్ పెళ్లికూతుర్లకు, జువెలరీ ప్రేమికులను ఆకర్షించేలా రాజుల కాలం నాటి డిజైన్స్ తో రూపొందించిన విరాజ్ పోల్కీ జువెలరీ షో ప్రదర్శన 16 నుండి 25 వరకు కొనసాగుతుందన్నారు షో రూమ్ మ్యానేజర్ అజయ్. రాయల్ డిజైన్స్ తో చేసిన అన్ని రకాల పోల్కీ జువెలరీ పై 24శాతం వరకు రాయితీ అందిస్తున్నట్టు తెలిపారు. అన్ని రకాల బడ్జెట్ వారికి అందుబాటు ధరలో రాయల్ పోల్కీ కలెక్షన్స్ అందిస్తున్నట్టు తెలపారు. ఈ జువెలరీ ప్రదర్శనలో భారీ నెక్లెస్ లు, లాంగ్ హారాలు. యూనిక్ కలర్ కాంటేషన్ స్టోన్ కలెక్షన్స్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో స్టోర్ నిర్వహకులు అజయ్, పోల్కీ కలెక్షన్ ఇంచార్జ్ గోరక్ నాథ్, పలువురు మోడల్స్ పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ఉద్యోగులపట్ల అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా టిఎన్‌జిఓ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపుమేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌వద్ద లంచ్ అవర్‌లో టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం ఆదేశాలమేరకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌వద్ద జిల్లా కార్యవర్గం,వివిధ యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శుల సమక్షంలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి,కేంద్ర,రాష్ట్ర ఉద్యోగులపట్ల కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరీని నిరసిస్తూ నిరసన ధర్నాను చేపట్టారు. సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయాలని, ఇన్‌కమ్ టాక్స్ పరిమితిని పది లక్షలకు పెంచాలని, కేంద్ర సంస్థలను ప్రైవేటీకరణ విధానంను పూర్తిగా మానుకోవాలని, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని రెగ్యూలరైజ్ చేయాలంటూ ప్ల కార్డులు చేతపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,ఉపాధ్యక్షులు కస్తూరి వేంకట్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,పబ్లిసిటీ సెక్రెటరి



శైలజా,జిల్లా కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్ ,కె.శ్రీనివాస్, నరేష్‌కుమార్,సభ్యులు సుజాత, ఖాలీద్, బి. శంకర్,శ్రీధర్ నాయుడు,ముఖీమ్ ఖురేషితోపాటు సుమారు 50 యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డా. ముజీబ్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవలే 6955 స్టాఫ్ నర్సులు,16504 మంది పోలీస్ కానిస్టేబుల్స్‌ని నియమించినందుకు ప్రత్యేకంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. నేటి నిరసన కార్యక్రమానికి తగిన అనుమతి ఇచ్చిన హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# హౌసింగ్ సొసైటీని విచ్ఛిన్నం చేసే కుట్రలు విడనాడాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ఓ వైపు ప్రయత్నాలు చేస్తుంటే ... మరోవైపు ఈ ప్రక్రియను అడ్డుకునేందుకు బీటీఎన్జీఓ హౌసింగ్ సొసైటీని విచ్ఛిన్నం చేసేందుకు కొంతమంది కుట్రలకు పాల్పడుతున్నారని గోపన్నపల్లి ఇళ్ల స్థలాల పరిరక్షణ సమితి చైర్మన్ పీవీవీ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ పాలకవర్గంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ... మూడు దశాబ్దాల సొంతింటి కలను దూరం చేసే కుట్రలను విడనాడాలని కోరారు. సొసైటీ తో సంబంధం లేని కొంతమంది వాట్సాప్ గ్రూపులో తప్పుడు సందేశాలు పంపిస్తూ సొసైటీ సభ్యులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. దురుద్దేశ్యంతో ఆరోపణలు చేసే వారిలో సొసైటీ సభ్యులు ఉంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పాలకవర్గంను కోరారు. స్థల పరిరక్షణ కోసం సొసైటీ పాలకవర్గం తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని అభినందిస్తున్నామని చెప్పారు. సభ్యులకు ఏమైనా సమస్యలు ఉంటే పాలకవర్గంతో చర్చించవచ్చని కోరారు.

# వంగ రాములు గౌడ్ మరణం బహుజన వర్గాలకు తీరని లోటు

**గౌడ ఐక్య సాధన సమితి నేత అంబాల నారాయణ గౌడ్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నిత్య చైతన్యశీల కార్య నిర్వాహకుడిగా జనంలో ఉండే వంగ రాములు గౌడ్ అర్ధంతరంగా అకాల మరణం చెందడం బహుజన వర్గాలను, గౌడ జాతి కుటుంబ సభ్యులను ఎంతగానో కలిచివేసిందనీ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి లోని నేరేడుమెట్ లో పరమపదించిన వంగా రాములు గౌడ్ భౌతికకాయాన్ని అంబాల నారాయణ గౌడ్ సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మనుషలను ప్రేమించడమే కాకుండ జంతు ప్రేమికులైన వారు ఎంతో మానవతవాదులనీ కొనియాడారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను నిలువెల్ల నింపుకొని వారు నడియాడిన ఖిలాషావురంలో జన్మించి ,అదే చైతన్యం ప్రదర్శించిన గొప్ప వీరుడు వంగ రాములు గౌడ్ అన్నారు.ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రామాలు నిర్వహించి, ప్రజాఉద్యమాలకు వెన్నంటి ఉన్న మీ మరణం ప్రజా ఉద్యమాలకు,ఉద్యమ నాయకత్వానికి తీరని లోటనీ ఆవేదన చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరలని కోరుతూ కుటుంబ సభ్యులకు గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటి తరువున ప్రగాఢ సానుబూతినీ అంబాల నారాయణ గౌడ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముద్దగోని రామ్మోహన్ గౌడ్, మిద్దేపల్లి విజయ్ గౌడ్, వేములయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, సిద్ధార్థ గౌడ్, దేశాని మహేష్ గౌడ్ ,అంబాల శ్రీనివాస్ గౌడ్ ,నక్క కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మల్లేపల్లి ప్రభుత్వ ఐటిఐలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా కార్యక్రమం-మైత్రి ప్రియ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్‌జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు హైదరాబాద్ మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లోని జిల్లా ఉపాధి కార్యాలయంనందు శనివారం ఉదయం 10.00 గంటలకు ప్రత్యేకంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారిణి మైత్రి ప్రియ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో మూడు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని,ఇందులో 120 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ ఉద్యోగాలకోసం పదవ తరగతి,ఇంటర్,డిగ్రీ కోర్సు విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు,తమ పూర్తి బయోడేటా,విద్యార్హతల సర్టిఫికేట్లతో జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ 8328428933 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

## గర్ల్ ఫ్రెండ్ మండి న్యూ బ్రాంచ్‌ను ప్రారంభించిన హీరోయిన్ శ్రీలీల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :గర్ల్ ఫ్రెండ్ మండి కు హైదరాబాద్ నగరంలో ఫ్యాన్స్ ఉన్నారు. ఫుడ్ లవర్స్ తమకు కావాల్సిన ఐటమ్స్ ను గర్ల్ ఫ్రెండ్ మండిలో ఎంజాయ్ చేస్తూ ఉంటారు. మాదాపూర్, గచ్చిబౌలి లో గర్ల్ ఫ్రెండ్ మండికి పలు బ్రాంచిలు ఉన్న విషయం తెలిసిందే. తాజాగా బంజారాహిల్స్ లో నూతనంగా గర్ల్ ఫ్రెండ్ ముండి కొత్త బ్రాంచ్ ను హీరోయిన్ శ్రీలీల ప్రారంభం చేశారు. బంజారాహిల్స్ లో జలగం వెంగలరావ్ పార్క్ ఎదురుగా ఉన్న గర్ల్ ఫ్రెండ్ మండి గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ఈ సందర్భంగా శ్రీలీల మాట్లాడుతూ... "నేను ఫుడ్ లవర్ ను , సో గర్ల్ ఫ్రెండ్ మండి న్యూ బ్రాంచి నా చేతుల మీదుగా లాంచ్ అవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే గర్ల్ ఫ్రెండ్ మండి ఓనర్ కుదిరేషన్ మాట్లాడుతూ... మాదాపూర్, గచ్చిబౌలి తరువాత బంజారాహిల్స్ లో మా బ్రాంచ్ ప్రారంభం కావడం సంతోషంగా ఉంద న్నారు. తమ దగ్గర నాన్ వెజ్ తో పాటు అన్ని రకాల వెజ్ ఐటమ్స్ ఉన్నాయని తెలిపారు.

## భూతం వారి పెళ్లి వేడుకల్లో ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, చేపూరి శంకరయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్.బి.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన భూతం వారి పెళ్లి వేడుకల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య బావ మరిది భూతం పవన్ అండ్ కళ్యాణిల పెళ్లి వేడుకకు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌తో పాలు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పల్లె కృష్ణ, సామాజిక సేవకులు చేపూరి సునీత, చేపూరి సింధు, చేపూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్,ఆటోనగర్‌లో కార్మికుల ర్యాలీ

▶▶ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మిక వేతనాలు పెరగాలి ▶▶ కార్మిక వర్గ వ్యతిరేక బిజెపిని గద్దె దించాలి ▶▶ సిఐటియు నాయకులు కీసరి నర్సిరెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేవ వ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని ఎల్బీనగర్, ఆటోనగర్,వనస్తలిపురం ప్రాంతాల్లో కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాద్యక్షులు కీసరి నర్సిరెడ్డి నాయకత్వంలో హయత్‌నగర్ క్రీడా కార్మికులు క్రీడా ప్రాంగణం నుంచి ఆటోనగర వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మికులు ఎల్బీనగర్‌లో ర్యాలీ నిర్వహించి బిజెపి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద కీసరి నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సబలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఆల్ పెన్సనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని చీలుస్తు కార్మిక వ్యతిరేక చట్టాలని తీసుకొచ్చిందని రైతులకు ఉన్న హక్కులను కాలరాశి కనీస మద్దతు ధరను ఎత్తివేసిందన్నారు. ఉపాధి హామీలో పని చేస్తున్న కార్మిలకు కనీస వేతనాలు కనీస కూలి, పనిదినాలు ఇవ్వడం లేదన్నారు. పాలకవర్గాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారా ఎండగట్టాలని ఈ సందర్భంగా వారు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బ్రహ్మాచారి, ఆంజనేయులు, సుదర్శన్‌రెడ్డి, సోమయ్య, కృష్ణయ్య, కనకయ్య, ఐఎఫ్‌టియు నాయకులు లింగం, యూనియన్‌ల నాయకులు సుదీర్, దయానంద్, రావుల రాజు, రమేష్, దర్శన్, రమాదేవి, మంజుల, పి.యాదయ్య, లావణ్య, వెంకటమ్మ, శ్రీదేవి, లింగం యాదవ్, స్వామి, జిహెచ్‌ఎమ్‌సి ఎంప్లాయిస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పార్నంది శ్రీనివాస్, కెవిపిఎస్ ఎల్బీనగర్ కార్యదర్శి బిట్ర దుర్గారావు, నగేష్, ఉపాధ్యక్షులు జంగయ్య, భాగ్యమ్మ, సంతోష, కృష్ణమ్మ, జయమ్మ, యాదమ్మ, పద్మ, మంజుల, అంజయ్య, సుక్కమ్మ, యాదగిరి, సత్తయ్య, శ్రీ రాములు, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతు గురు రవిదాస్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా జరపాలి

### అఖిల భారతీయ రవి దాసియ ధర్మ సంఘటన నేతల విజ్ఞప్తి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాదిగల ఆరాధ్య దైవం సంతు గురు రవి దాస్ 647వ జయంతి వేడుకలను ఫిబ్రవరి 24న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారతీయ రవిదాసియ ధర్మ సంఘటనం రాష్ట్ర అధ్యక్షులు ఆరేపాగ ప్రమోద్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంస్థ జాతీయ గౌరవ అధ్యక్షురాలు, మాజీ మంత్రి పుష్పలీల మాట్లాడుతూ.... సంతు గురు రవి దాస్ పై ఉత్తర భారత దేశంలో ఉన్నంత ప్రాచుర్యం దక్షిణ భారతదేశంలో లేదని తెలిపారు. జ్ఞాన సంపన్నులైన మాదిగలు తరతరాలుగా సమాజంలో అణగదొక్కబడుతున్నారని వాపోయారు. దేవుని దృాఎష్టిలో అందరూ సమానులేనని రవిదాస్ మహాత్ముడు ప్రబోధించాడని తెలిపారు. అటువంటి మహనీయుని జయంతి ఫిబ్రవరి 24ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడమే మాదిగ జాతికిచ్చే సమున్నత గౌరవమని పేర్కొన్నారు. చైర్మన్ ప్రమోద్ మహారాజ్ మాట్లాడుతూ... వివిధ కులాలకు చెందిన ప్రసిద్ధ మహనీయుల జయంతోత్సవాలను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వాలు జరుపుతున్న విషయం అందరికీ తెలుసునని వెల్లడించారు. మాదిగల ఆరాధ్య దైవమైన సంతు గురు రవి దాస్ జన్మదినాన్ని కూడా ప్రభుత్వమే జరపాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో



పీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ ఆర్ మోహన్ , ఐక్య మాదిగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నానావురం శివరాజ్ మాదిగ, అడ్వకేట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రవీణ్ కుమార్, బహుజన సాహిత్య అకాడమీ జాతి అధ్యక్షులు నల్ల రాధాకృాఎష్ణ, సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనుకుంట్ల విజయ్ కుమార్ ,భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు రాము, మనబోతుల శ్రీనివాస్, హైకోర్టు అడ్వకేట్ రాజు, శివరాజ్ మాదిగ, ఆరేపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## గోషామహల్ బల్దియా డిఎంసిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విద్యాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన బద్దం సతీష్‌గౌడ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃగోషామహల్ సర్కిల్ బల్దియా డి.ఎం.సి.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన విద్యాధర్‌ను గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దం సతీష్‌గౌడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగాకల్సి ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా సిద్దిఅంబర్ బజార్, బేగంబజార్,బర్తన్‌బజార్ మార్కెట్లలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని, నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్ల నిర్మాణం పనులు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడంలేదని వినతిపత్రం అందజేశారు. సర్కిల్-14లో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని,విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందిమాత్రం చూసిచూడనట్లుగా వ్యవహారిస్తూ ప్రేక్షకపాత్రను ప్రదర్శిస్తున్నారని ఆయన డి.ఎం.సి.కి ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలమీద కొరధా ఝుళిపించి,టౌన్ ప్లానింగ్ అధికార,సిబ్బంది నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నందు,వారిమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆయన కోరారు. అందుకు డి.ఎం.సి. వెంటనే స్పందించి, అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బందిమీద తగిన చర్యలు తీసుకుంటామని తగిన హామీ ఇచ్చినట్లు బద్దం సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్‌యాదవ్,నాగభూషణం చారి, రాధాకృష్ణ, శ్రీకాంత్,గాలి గణేష్, ఆశోక్,నరేందర్,చెందు గౌడ్,లోహిత్ పాల్గొనారు.

## 19న జయసూర్య 'భగత్‌సింగ్' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అశోక్‌నగర్ సాంస్కృతిక కేంద్రం నూతనభవనంలో ఈనెల 19న సా. 5గం. లకు సాహితీ,సంగీత సమ్మేళనం నిర్వహిస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు,అనువాదకుడు జయసూర్య రచించిన అమర్ షహీద్ భగత్‌సింగ్ పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్టు జయసూర్య ఓప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా డా.కేవీ రమణాచారి (రిటైర్ట్ ఐఏఎస్),బి.రామ్మూర్తి,డా.బైసాదేవదాసు,డా.గోపరాజు నారాయణరావు,డా.ఈటెల సమ్మన్న,డా.సురేశ్ చంద్రశర్మ, డా.ముదునూరి వెంకటేశ్వరరావు,బ్నిం-లు అతిథులుగా హాజరవుతున్నారని జయసూర్య తెలిపారు.కేవీ రవిప్రభ,బాల చిత్రకారుడు మాస్టర్ శశిధర్‌లకు సత్కారం ఉంటుందన్నారు.కవితామాధురిచే సరదాక్విజ్,మల్లిక,లక్ష్మి,శశిధర్‌చే సంగీత విభావరి,శశిధర్ చిత్రకళాప్రదర్శన,కవుల పుస్తకప్రదర్శననిర్వహిస్తున్నామన్నారు. సీహెచ్‌కృష్ణ, కవితామాధురి,బి.రామ్మూర్తి,బి.సూర్యప్రకాశ్ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE XIV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**
O.S.N0.89 OF 2024
BETWEEN:
SOMA SRINIVAS And others
.. PLAINTIFFS
AND
THE TAHSILDAR, Hayathnagar Mandal, And others .. DEFENDANTS
To
D-2 ALL CONCERNED
NOTICE
The Plaintiffs had filed the above suit for Declaration to Declare the Plaintiffs as Legal Heirs of Late Soma Jyothi for the purpose of legal status as well as for sale of Plot No.48, admeasuring 150 sq.yds or 125.4 sq.mts in Sy.Nos.305 & 307, situated at Kuntloor Village, Hayathnagar Present Abdullapuremet Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.48/1, South: Plot No.47, East: 30 Feet Wide Road and West: Neighbours Land. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 01.03.2024 at 10.30 a.m. Therefore you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.
[BY ORDER OF THE COURT]
Sd/- **CH.VENKATESHWARLU, KHAIRUNISSA,** Advocates
H.No.10-6-410/1, Yadagiri Nilayam, Road No.10, Sainagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy District. Ph: 9440896272

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**
I.A. No. 5598 of 2023
IN
AS SR No. 25265 OF 2023
Between:
M. Bashu Yadav
...Petitioner / Appellant
AND
G. Mallesh & another
... Respondents
To,
G. Mallesh, S/o Not known to the Petitiner / Appellant aged about: 44 years, Occ.: Business, R/o. 13-4-576/A, New Ganga Nagar, Jiyaguda, Hyderabad, T.S.
...Respondent No.1
Whereas the Petitioner / Appellant herein has filed the above Petition Under Section 5 of Limitation Act for seeking condonation of delay against you. You are hereby summoned to appear in the court of Hon'ble Chief Judge, City Civil Court at Hyderabad, in person or through an Advocate duly instructed, on 06-03-2024 at about 10:30 a.m., failing which the matter will be heard and decided as per law.
//By order of the Hon'ble Court//
**C SRI RAM,**
**P. VEENA MADHURI**
Advocates
Office at H.No.12-2-582/2/A, Sai Nagar Colony, Gudimalkapur, Hyderabad. Cell No.9346614293

# ఘనంగా బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మెమోరియా పేరిట హరిహర కళాభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, కె. రూపారెడ్డి, రీజినల్ ఆపరే షన్స్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ కె. కౌశిక్‌రెడ్డి, ఆపేరేషన్స్ అండ్ మార్కెటింగ్ కంట్రీ హెడ్ ( రీజినల్ ఆఫీస్ డిల్లీ ) గిరీష్ మఖ్వాన, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎస్. కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమిక్స్ రీజినల్ డైరెక్టర్ శ్రీ కాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులలో ఉత్సాహంతో పాటు మనో వికాసాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. అనంతరం కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానానికి ధీటుగా విద్యార్థులు తమ ప్రతిభా పాఠవాలు అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. విధ్యార్థులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేసిన బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందాన్ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను, విద్యార్థులను, తల్లిదండ్రులను వారు ప్రశంసించారు.

# స్వీకర్ రిహాబిలిటేషన్‌లో సరోజినీ నాయుడు జయంతి వేడుకలు




## ఘనంగా నిర్వహించిన బిజెపి నేత సుధాకర్ గాంధీ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతిని సికింద్రాబాద్ లోని స్వీకర్ రిహాబిలిటేషన్ సెంటర్లో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు సుధాకర్ గాందె ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథి బిజెపి ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు తో కలిసి కేక్ను కట్ చేశారు. అనంతరం సుధాకర్ గాందే మాట్లాడుతూ.... జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వేడుకలను నిర్వహించడమంటే మహిళా శక్తిని ప్రోత్సహించడమేనన్నారు. వారు అన్ని రంగాల్లో ముందుకు సాగేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలకు వచ్చిన ప్రతి ఒక్కరూ.. నారీ శక్తి సాధికారతకు కృూఎషి చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావు మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ మహిళల కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మహిళల సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. గత 10 ఏళ్లలో మహిళా శక్తిని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు మోడీ ప్రభుత్వం విశేషంగా పని చేస్తుందన్నారు. అనంతరం ఈ వేడుకల్లో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పలు బహుమతులు, ఆట వస్తువులు, తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ , భాస్కర్ రావు , రిహాబిటేషన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ‘కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి’




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃభారతీయన్యాయసంహిత 2023లోని హిట్ అండ్ రన్‌చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలని,కేంద్రప్రభుత్వంప్రజావ్యతిరేక విధానాలు మానుకోకపోతే తగినబుద్ధి చెపుతామని సమస్యలపరిష్కారానికి దేశ్యాప్తంగా రవాణారంగ కార్మికుల ఆందోళనను తీవ్రతరం చేస్తామని తెలంగాణ ట్రాన్స్‌పోర్టువర్కర్స్ జేఏసీపిలుపు నిచ్చింది.బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం వద్ద నుండి నారాయణగూడ చౌరస్తా వరకు జేఏసీనేతలు భారీ ర్యాలీనిర్వహించారు.బి.వెంకటేశం ఏఐటీయూసీ,వి.మారయ్య బీఆర్‌టీయూ,అజయ్‌బాబుసీఐటీయూ,ప్రవీణ్,సలీం,షేక్‌సలావుద్దీన్,తిరుమలేశ్‌గౌడ్,నగేశ్,సతీశ్,కిరణ్,,సంతోష్‌లు ఈర్యాలీలోపాల్గొన్నారు.

## ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్యకు కొండ జానయ్య గౌడ్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన అమరగాని కృష్ణయ్యను వారి కార్యాలయంలో రాష్ట్ర గీత కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ కొండ జానయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలో నేరాల నియంత్రణకు, శాంతి బద్రతల పరిరక్షణకు ఏసిపి కృష్ణయ్య నిరంతరం కృషి చేస్తారని ఈ సందర్భంగా జానయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసిపికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జానయ్యగౌడ్‌తో పాటు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టైగర్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చనగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జాలె వెంకట్‌రెడ్డి, దుబ్బాక గోపాల్‌రెడ్డి, ఎర్ర శేఖర్‌గౌడ్, కడారి బాలక్రిష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో దక్షిణాది వంటల కళాఖండం ఐదు ( ఏఐడియు) ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఐదు ( ఏఐడీయూ),అది తెలుగు, కన్నడ భాషలలో ఐదుకి అనువదించినందున ఇది ఆ స్ఫూర్తిని పునర్నిర్వచించింది, ఇది తమిళనాడు, కేరళ, తెలంగాణ, కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ నుండి వైవిధ్యమైన రుచులు వంటకాలను ఒకే చోట చేర్చడాన్ని సూచిస్తున్నందున ఇది ఎపిక్యూరియన్ ఆనందం కోసం అసాధారణమైన స్వర్గధామాన్ని అందిస్తుంది. ముత్యాల నగరంగా కీర్తించబడుతున్న హైదరాబాద్‌లో అతిథులను జూబ్లీహిల్స్‌కు స్వాగతిస్తూ, ఒకే పైకప్పు క్రింద ఈ రుచుల ఆస్వాదన చేయిస్తుంది. గ్యాస్ట్రోనమిక్ ఎక్సలెన్స్ యొక్క ప్రమాణాలను సమున్నతం చేస్తూ, ఈ రెస్టారెంట్ దక్షిణ భారతదేశం యొక్క శక్తివంతమైన రుచులను పరిచయం చేస్తుంది, ఈ ప్రాంతంలో అధునాతన మరియు రిఫష్ లగ్జరీ భోజన అనుభవాన్ని అందిస్తుంది. అయిదు, దక్షిణ భారత వంటకాలను గ్లోబల్ మ్యాప్‌లోకి తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది, అతిథులకు ఐదు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న విభిన్న కలినరీ సంప్రదాయాల యొక్క సంపూర్ణ అనుభవాన్ని అందిస్తుంది.అయిదు దాని మెనులో వైవిధ్యమైన రుచుల యొక్క అద్భుతమైన సింఫొనీని ఆర్కెస్ట్రేట్ చేస్తుంది, ప్రతి రుచిని చక్కగా మరియు ఆనందంతో అందించే కలినరీ అనుభవానికి వాగ్దానం చేస్తుంది. సూక్ష్మ అంశాలకు సైతం అమిత ప్రాధాన్యత అందిస్తూ రూపొందించిన వంటకం ఆహ్లాదకరమైన రుచులు మరియు అల్లికల ప్రయాణాన్ని ప్రారంభించేందుకు ఆహ్వానం పలికింది.

# నిరుద్యోగులకు చేయూత అందించడం అభినందనీయం:డిసిపి మధుకర్ స్వామి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుని విద్యార్థులను ఉద్యోగస్తులుగా మార్చడంలో ఏస్ సంస్థ కృూఎషి మరువలేనిదని డిసిపి ( పిటిసి ప్రిన్సిపల్ అంబర్ పేట, మేడ్చల్) మధుకర్ స్వామి అన్నారు. శుక్రవారం చైతన్యపురిలోని శ్రీసాయిఫంక్షన్ హాల్లో ఏస్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుకర్ స్వామి మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దడం అంటే ఎంతో శక్తి శ్రమతో కూడుకున్నదని అన్నారు. పదేళ్లుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉద్యోగం సాధించడంలో ఏస్ శిక్షణ సంస్థ సఫలీకృూఎతమైందని తెలిపారు. సంస్థచైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో 1500 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, 117 మంది ఎస్సై ఉద్యోగాలు పొందారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ అన్వేషణలో ఉన్న విద్యార్థులకు ఏస్ చిరునామాగా మారింది. తమకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న 8 శాఖలలో సాధారణ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేయడంలో సఫలీకృూఎతం అయ్యామని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంత సులభమైనది కాదని పట్టుదల లక్ష్యం దిశానిర్దేశం ఇచ్చే ఏస్ వంటి సంస్థలో అది సాధ్యమని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రుల సమక్షంలో మోమెంటోలను బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో...రథసప్తమి

## సూర్యప్రభ వాహనంపై వెంకన్న స్వామి ఊరేగింపు



అల్వాల్ మేజర్ న్యూస్: రథసప్తమిని శుక్ర వారం అల్వాల్ పట్టణ పరిధిలో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరువుకు న్నారు.రథసప్తమి పురస్క రించుకుని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో స్వామివారిని సూర్యప్రభ వాహనంపై పుర వీధుల లో ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘు పంతులు మాట్లాడుతూ.. రథసప్తమిని సూర్య భగ వానుని పుట్టిన రోజుగా జరువుకుంటారని తెలిపా రు. చీకట్లను తొలగించి సమస్థ లోకాలకు వెలుగు లు పంచేవాడు సూర్య భగవానుడన్నారు. ఆయ నను పూజించిన వారికి మంచి జరుగుతుందన్నా రు.సూర్యకిరణాల ద్వారా మన దేహంపై పడటం వల్ల చర్మ వ్యాధులను నిరోధించే శక్తిని పొందే విటమిన్ 'డి' లభిస్తుందని చెప్పారు. అందుకే మన పూర్వీకులు సంధ్యా వందనం, సూర్య నమ స్కారాలు ఆచరించే వార ని తెలిపారు. సూర్యుడు తన రథాన్ని దక్షిణ దిశ నుండి ఉత్తర దిశకు గమ నం మార్చే తిథి రోజు 'రథ సప్తమి' అన్నారు.ఈ కార్యక్రమంలో వంశీ పంతులు, సురేందర్ రెడ్డి, రామచందర్రావు, శివరా మ కృూఎష్ణ, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల ధర్నా..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు ఇందిరాపార్కు ధర్నాచౌక్‌వద్ద ధర్నానిర్వహించారు.దేశవ్యాప్త ధర్నాపిలుపులో భాగంగా సుమారు 300మంది గ్రామీణ బ్యాంకు ఉద్యోగులు,అధికారులు,తాత్కాలిక,విశ్రాంత సిబ్బంది ధర్నాలోపాల్గొన్నారు.దేశవ్యాప్తంగా 43గ్రామీణ బ్యాంకులు,22వేల శాఖలతో40కోట్ల మంది ఖాతాదారలతో బ్యాంకింగ్‌సేవలు అందిస్తున్నాయని ఉద్యోగసంఘాల నేతలుపేర్కొన్నారు.బ్యాంకులో 30వేలకు పైగా ఖాళీలు ఉన్నాయన్నారు.వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.15వేలకు పైగాఉన్న తాత్కాలిక ఉద్యోగులను వెంటనేరెగ్యులరైజ్ చేయాలన్నారు.ఈనెల 23నదేశ వ్యాప్తంగా 1రోజుసమ్మె,మార్చిలో 27,28న 2రోజుల సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు.ఏపీ,తెలంగాణ రాష్ట్రాల రీజినల్,రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు బి.రవికాంత్ అధ్యక్షులు,ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి ప్రధానకార్యదర్శి,కే.బిక్షమయ్యఉపాధ్యక్షులు,జయరాములు,సత్యపాల్‌రెడ్డి,ఉద్యోగులు ఈధర్నాలడపాల్గొన్నారు.

## ఉద్యోగస్తులుగా మార్చడంలో ఏస్ సంస్థ కృషి మరువలేనిది: డిసిపి మధుకర్ స్వామి





ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;ప్రభుత్వ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుని విద్యార్థులను ఉద్యోగస్తులుగా మార్చడంలో ఏస్ సంస్థ కృషి మరువలేనిది అని డిసిపి ( పి టి సి ప్రిన్సిపల్ అంబర్పేట్ ,మేడ్చల్) మధుకర్ స్వామి అన్నారు. శుక్రవారం చైతన్యపురి లని శ్రీ సాయిఫంక్షన్ హాల్లో శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుకర్ స్వామి మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్దడం అంటే ఎంతో శక్తి శ్రమతో కూడుకున్నదని అన్నారు. పదేళ్లుగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉద్యోగం సాధించడంలో ఏస్ శిక్షణ సంస్థ సఫలీకృతమైందని తెలిపారు. అనంతరం సంస్థచైర్మన్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో 1500 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని, 117 మంది ఎస్సై ఉద్యోగాలు పొందారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ అన్వేషణ లో ఉన్న విద్యార్థులకు ఏస్ చిరునామా గా మారింది.తమకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న 8 శాఖలలో సాధారణ విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగార్థుల గా చేయడం లో సఫలీకృతం అయ్యామని అన్నారు. ఈ పోటీ ప్రపంచం లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంత సులభమైనది కాదని పట్టుదల లక్ష్యం,దిశానిర్దేశం ఇచ్చే ఏస్ వంటి సంస్థలో అది సాధ్యమని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రుల సమక్షంలో మూమెంటో లను బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువస్తు న్న కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించుతామని మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. దేశ వ్యాప్త సెక్టోరియాల్ భారత్ బంద్ సమ్మె పిలుపులో భాగంగా బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో సీఐటీయు ఆధ్వర్యంలో 600 మందితో భారీ నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఐలాపురం రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా చేయడమే కనీస వేతనాలను నిర్ణయించే విధానానికి స్వస్తి పలికారన్నారు. కనీస వేతనాలను నెలకు రూ. 26 వేలను నిర్ణయిం చేందుకు అంగీకరించడని, తిరిగి కార్మికులకు 12ల పని విధానాన్ని తీసుకువచ్చిందని, అదే విధంగా వ్యవసాయ కూలీలకు జీవనాధారంగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం బడ్జెట్ ను తగ్గిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించేందుకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిరాకరిస్తుందని అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం ఈ సమ్మెతో నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకుని ప్రతి ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆరు గ్యారంటీలతో కూడిన సేకరణతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాలు అమ్మటం, ప్రైవేటుపరం చేయడం, కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, ఫీల్డ్ అసిస్టెంట్స్ కస్తూర్బా, ఎన్ఆర్ హెచ్ ఎం లాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు రూ. 26 లు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని అన్నారు. నిత్యం పెరుగుతున్న ధరలను అదుపుచేసి నిత్యవసరాల వస్తువులపై జీఎస్టీని ఉప సంహరించుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ లకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక వర్గం తిరగబడక తప్పదని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మిక వర్గంతో పెట్టుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికులు సరైన సమయంలో సరైన తీర్పు ఇస్తారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మాజీ రాష్ట్ర నాయకులు వి. వెంకట నరసయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, ట్రాన్స్ పోర్ట్ రంగం మండల కార్యదర్శి పి. శంకర్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జి. కార్తీక్, రమణ, మల్లేష్, యాదవ రెడ్డి, భాషమ్మ, మౌనిక, పుష్ప, జైతున్, సంగీత, లక్ష్మి సౌజన్య, సారిక, ఆనంద్, వినోద, శ్వేత, స్రవంతి, శ్రీదేవి, యమున, లక్ష్మి, వనిత తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయవచ్చు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల మేధో శక్తి మరింత మెరుగుపడుతుందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని బాపునగర్ లోని కాలనీలో సెయింట్ జేవియర్ స్కూల్ లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు గానూ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై దృష్టి సారించి వారికి సహకరిస్తూ భవిష్యత్ తరాలకు వారి సహాయ సహకారాలను అందించే విధంగా తయారు చేయవలసిందిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎస్. రాజలక్ష్మి, చైర్ పర్సన్ . రాజు, బాపునగర్ కాలనీ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజు, ప్రశాంతి నగర్ కాలనీ ప్రెసిడెంట్ యాదయ్య, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, అశోక్, ప్రభాకర్ రెడ్డి, నర్సింహా, మహేష్ చారీ, నయీమ్, యూసుఫ్, ముంతాజ్ బేగం, విద్యార్థుల తల్లి తండ్రులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 న ఆస్ట్రేలియా అడ్మిషన్ డే

### - యూని ఎక్స్పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్




బంజారాహిల్స్, మేజర్ న్యూస్ ; ఆస్ట్రేలియా దేశంలోఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని విద్యార్థుల కోసం యూని ఎక్స్ పర్ట్స్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18న సోమాజిగూడ లోని సంస్థ కార్యాల యంలో ఆస్ట్రేలి యాఅడ్మిషన్ డే ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ఆపరేషన్ హెడ్ ఉమా తెలిపారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ...ఆస్ట్రేలియా చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఇది ఒక సువర్ణ అవకాశం అని అన్నారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ లో పాల్గొనే విద్యార్థులు, తల్లిదండ్రులు వీసా రికట్మెంట్స్, అడ్మిషన్ రికట్మెంట్స్, స్కాలర్షిప్ ఆప్షన్స్, లాంగర్ స్టే బ్యాక్ ఆప్షన్స్, ట్రావెల్ అప్డేట్స్ తదితర అంశాలపై నేరుగా యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించి తమ సందేహాలను నివృఎత్తి చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9912328645 నెంబర్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## ఘనంగా బండపల్లి భవాని శంకర్ జన్మదిన వేడుకలు



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ, జిహెచ్ఎంసి కంటెస్టెంట్ కార్పోరేటర్ (రెహమత్ నగర్ డివిజన్-102) బండపల్లి భవాని శంకర్ జన్మదిన వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భవానీ శంకర్ సేవలు అన్ని వర్గాలవారికి అందే విధంగా ఉంటాయని, ఎవ్వరికీ ఎ ఇబ్బంది ఉన్నా, అన్నా అంటే సహాయం చేస్తారని, జుబ్లీహిల్స్ ప్రజలకు భవానీ శంకర్ ఎప్పుడు అందుబాటులో ఉంటారని పలువురు పేర్కొన్నారు. యూసఫ్ గూడ లో జరిగిన కార్యక్రమం లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ మహిళా అధ్యక్షురాలు ప్రీతి, రహమత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఆండాలు, రహమత్ నగర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నాగరాజు, జి. దేవేందర్, అరుణ్ గౌడ్, మేఘన, పద్మ, ప్రకాష్, సాయి, ఎన్. ఎస్. యు ట్రెజరర్ స్వామి కమల్, మదర్ తెరిసా అసోసియేషన్ సుందర్, మార్టిన్, గణేష్ ఉత్సవ్ కమిటీ రహమత్ నగర్ చౌరస్తా నటరాజ్ యాదవ్, రాజేందర్ గుప్తా, రవీందర్ రెడ్డి, ముత్యాల యాదగిరి, పెద్ద రమేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరైన పరమేశ్వర్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ హౌసింగ్ బోర్డ్ మీర్పేట్ డివిజన్లోని మంగాపురం లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ ,సీత రామ్ రెడ్డి ,పోలేపక అంజయ్య ,గుర్రాల సంతోష్ రెడ్డి ,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఉదయ్ కిరణ్ కుమార్, భూపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, సుబ్బు ,సంజీవరెడ్డి, సాంబయ్య, జయరాజు, శ్రీకాంత్ జయ రావు, సునీల్, స్వర్ణలత, జోతి ,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ రేషనింగ్ అధికారిగా నియమితులైన ఫణీంద్ర రెడ్డిని సత్కరించిన వాణిజ్య పన్నుల శాఖ టి.ఎన్.జి.ఓ. నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం అధ్యక్షులు రావుల ప్రదీప్‌కుమార్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి రహమత్ అలీ, సహ అధ్యక్షులు హరిప్రసాద్,కోశాధికారి డి. శ్రీనివాస్‌రావులుకల్సి శుక్రవారం ఇంతకుముందు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమీషనర్‌గా పనిచేస్తూ ఐ.ఏ.ఎస్.గా పదోన్నతి పొంది చీఫ్ రేషనింగ్ అధికారిగా నియమితులైన ఫణీంద్ర రెడ్డిని మర్యాద పూర్వకంగా వారుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వే ల్యాండ్ శాఖ క్యాలండర్‌ను ఆవిష్కరించిన జె.డి. ఏ. భాస్కర్-ప్రసన్న లక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వే ల్యాండ్ శాఖ క్యాలండర్‌ను శుక్రవారం జె.డి. ఏ. భాస్కర్, ప్రసన్న లక్ష్మి,ఏ.డి. రాము,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోండూరు గంగాధర్,నగర శాఖ అధ్యక్షులు పి. లక్ష్మణ్‌రావు,నగర కార్యదర్శి మహ్మద్ అథిక్ పాషలు పాల్గొని లాంఛనంగా నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు బి. నాగరాజు,కార్యదర్శి ఎం.ఏ. కరీం,ఉపాధ్యక్షులు లక్ష్మణ్,కోశాధికారి జలపతిరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌లు మాట్లాడుతూ నాల్గవ తరగతి సర్వే ల్యాండ్ డిపార్టుమెంట్ యూనిట్‌వారు కల్సికట్టుగా నూతన సంవత్సర క్యాలండర్‌ను రూపొందించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. క్యాలండర్ ఆవిష్కరణవల్ల తోటి ఉద్యోగుల్లో మరింత ఐకమత్యం పెంచేందుకు,క్యాలండర్‌లో సంఘం చేపట్టే కార్యక్రమాలనుకూడ గుర్తించుకునేందుకు ఎంతో దోహదం చేస్తుందన్నారు.

# యాప్రాల్‌లో మహిళ మిస్సింగ్

**-భర్తతో గొడవ...ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య...**

**-కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆర్థిక ఇబ్బందులతో భర్తతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైంది. సీఐ కె సీతారాం కథనం ప్రకారం..లకౌత్ మౌనిక(22)ను సురేష్ 2019వ సంవత్సరంలో వివాహం చేసుకున్నాడు. యాప్రాల్‌లో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. వారికి కుమారుడు ఉన్నాడు. కాగా ఆర్థిక సమస్యలతో భార్య భర్తలకు గత కొన్ని రోజుల నుంచి గొడవలు జరుగుతున్నాయి. ఈనెల 15వ తేదిన భర్త భార్యతో గొడవ పడి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి 6 గంటల సమయంలో వచ్చే సరికి తన భార్య ఇంట్లో కన్పించలేదు. తన భార్య మౌనిక కోసం చుట్టుప్రక్కల, తెలిసిన బంధువుల ఇండ్లలో ఎంత వెతికిని ఫలితం లేకపోయింది. దీంతో 16వ తేది (శుక్రవారం) ఉదయం జవహర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భర్త సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# వ్యాధుల వ్యాక్సిన్‌పై నిజాం కళాశాలలో అవగాహన సదస్సు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహమ్మారి వ్యాధుల వ్యాక్సిన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ గురించి తెలియజేస్తూ పలు కళాశాలలో సదస్సులు నిర్వహిస్తున్నామని భారత్ బయోటెక్ క్వాలిటీ కంట్రోల్ హెడ్ డాక్టర్ బ్రాఎందా గన్నేరు పేర్కొన్నారు. భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, నిజాం కళాశాల ల ఆధ్వర్యంలో సంయుక్తంగా వ్యాక్సిన్ డెవలప్మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్: క్వాలిటీ అట్రిబ్యూట్స్ అనే అంశంపై శుక్రవారం నిజాం కళాశాలలో ఒకరోజు సదస్సు నిర్వహించారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా అధ్యక్షత నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ బ్రాఎందా గన్నేరు మాట్లాడుతూ .... కోవిడ్ మహమ్మారి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మానవాళికి చేసిన నష్టం అందరికీ తెలిసిందే అన్నారు. అయితే కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంలో, నివారించడంలో కోవాక్సిన్ ద్వారా భారత్ బయోటెక్ సంస్థ చేసిన కృాఎషి ఎంతో ఉందని వివరించారు. రానున్న రోజుల్లో ఎలాంటి మహమ్మారి వచ్చినా

దానిని ఎదుర్కునేందుకు భారత్ బయోటెక్ సిద్ధంగా ఉందని ఇందుకోసం విద్యార్థులను వారియర్స్ గా తయారు చేస్తున్నామని చెప్పారు. ఉమెన్ లిఫ్ట్ హెల్త్ లీడర్షిప్ ప్రోగ్రామ్ ద్వారా అంతర్జాతీయంగా భారత్ బయో టెక్ భాగస్వామ్యమైందని వివరించారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే నాలుగు కళాశాలలో వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. వ్యాక్సిన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రక్రియలో ఎక్కువమంది యువతను భాగస్వామ్యం చేయడం కోసం భారత్ బయోటెక్ కృాఎషి చేస్తున్నదని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి .బీమా మాట్లాడుతూ



... కోవిడ్ మహమ్మారికి ముందు ...తర్వాత ప్రజల్లో ఉన్న దృాఎక్పథాలను విద్యార్థులకు తెలియజేస్తూ ఈ క్రమంలో పాఠాలను, గుణ పాఠాలను చర్చించుకునేందుకు సదస్సుల ద్వారా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. కోవిడ్ మహమ్మారి నివారణలో భారత్ బయోటెక్ చేసిన కృాఎషి ఎనలేనిదని చెప్పారు. ఈ కృాఎషిగాను భారత్ బయోటెక్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృాఎష్ణ ఎల్లాకు భారతరత్న అవార్డు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మహమ్మారి లపై విద్యార్థుల్లో అవగాహన, పరిశోధనలు పెంపొందించేందుకుగాను భారత్ బయోటెక్ సంస్థతో తమ కళాశాల ముందుకు సాగుతుందని వివరించారు. ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ పరిశ్రమల్లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకుగాను ఇలాంటి సదస్సులు దోహదపడతాయని పేర్కొన్నారు.నిజాం కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ డి సాంబశివ సదస్సుకు సమన్వయకర్తగా వ్యవహరించారు.

# గ్యాస్ అక్రమాలపై ఉక్కు పాదం

**-పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటీ - మాచన రఘునందన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్:గ్యాస్ డెలివరి లో జాప్యం పలు అనుమానాలకు తావిస్తుందని, సాధ్యమైనంత వరకు త్వరిత గతిన డోర్ డెలివరి చేయాల్సిందిగా పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డి టీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు ఆయన పాల్మాకుల లో గ్యాస్ ఏజన్సీ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ డెలివరీ బాయ్స్ దోపిడి ని అరికట్టక పోతే అక్రమాలు జరిగేందుకు అవకాశం లేకపోలేదని అన్నారు. ఇప్పటికే పలు గ్యాస్ ఏజన్సీ ల్లో అక్రమాలు జరిగినట్లు తేలిందని రఘునందన్ చెప్పారు. ఫిబ్రవరి లో ఎన్ని బుకింగ్స్ వచ్చాయి,ఎన్ని బండలు డెలివరీ చేశారు ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## 'అన్నీ తెలిసిన అయ్యకు వందనం-రమాదేవి కులకర్ణి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'అన్నీ తెలిసిన అయ్యకు వందనం'-ఆధ్యాత్మిక పుస్తకం పారాయణ గ్రంథంలా ఉంటుంది. షిర్డిసాయిబాబా తాత్విక సత్యాలను అంతర్లీనంగా చెబుతుంది .ఈపుస్తకం 52 అధ్యాయాలు ఉంటాయి. కరోనా సమయంలో రచయిత్రి రమాదేవికులకర్ణి ఊహల్లోనుండి అలవోకగా జాలువారిన భావచైతన్యంగా ఈపుస్తకం మనలో దైవంపట్లప్రేమను రగిలిస్తుందనడంలో సందేహం లేదు. చెత్తబండి -దీర్ఘకవిత ద్వారా ప్రతీకాత్మకంగా సమాజప్రగతికి అడ్డు ఉన్న చెత్తను తొలగించుకుని ప్రగతిని సాధించాలనే సందేశం ఉంటుంది. బుక్‌ఫెయిర్‌లోని మహిళారచయిత్రుల రచనల వేదిక అక్షరయాన్-ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రమాదేవి కులకర్ణి మాట్లాడుతూ...'విశ్వవ్యాప్తంగా ఉన్న దైవాన్ని తెలుసుకోవాలంటే గురువు ద్వారానే తెలస్తుంద ని అన్నారు. గురువుబోధనలను పాటించాలన్నారు. దైవాన్ని ఫ్రెండ్‌గా భావించాలని అన్నారు. మనపూజా విధానాలు కూడా దైవాన్ని మనకు దగ్గరగా భావించడం జరుగుతుందని గణపతి,దసరా,సత్యనారాయణ స్వామి ఇతర దేవుళ్ళపూజలు ఇదే సందేశమిస్తాయన్నారు. నమ్మకం ఉండాలి కానీ మూఢనమ్మకాలు వుండొద్దని, ఆధ్యాత్మిక మార్గంలో ఈ సూత్రాన్ని పాటించాలని తెలిపారు.'ప్రసిద్ధ కవయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి నేతృత్వంలో 1500 ప్లస్ రచయిత్రులకు వేదికగాఅక్షరయాన్ -ఏర్పాటు అయ్యిందన్నారు. కరోనా,విత్తన సదస్సు,చిన్నపిల్లలపై లైగింక వేధింపులపై గ్రౌండ్ రిపోర్టు 'పసిమొలకలు రుధిరజ్వాలలు',షీటీమ్స్. ప్రభుత్వంపథకాలపై స్త్రీలకోసం,సమాజం కోసం బాధ్యతతో ఎన్నో రచనలను అక్షరయాన్ సమాజానికి అందించిందన్నారు ఫ్రీబస్ పై కవిత్వాన్ని కవయిత్రులు రాసారని తెలిపారు. బాల కవులు,క వయిత్రులు కూడా అక్షరయాన్‌లో న్నారని కులకర్ణి పేర్కొన్నారు. ఇండియా మొత్తం తెలుగు రైటర్స్ ఈ గ్రూప్ లో ఉన్నారని తెలిపారు. మహిళలు,సమాజానికిసంబంధించిన పుస్తకాలు,రచయిత్రులే రాసిన పుస్తకాలు అక్షరయాన్ స్టాల్ లో లభిస్తాయని రమాదేవి కులకర్ణి తెలిపారు.

## సూర్యాపేట్‌లో జరిగే కబడ్డీ సబ్ జూనియర్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బయలుదేరిన వివేకానంద హైస్కూల్ విద్యార్థులు



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ గర్ల్స్ టీ ఇంటర్ డిస్ట్రిక్టు సబ్ జూనియర్ అండర్-14 తెలంగాణ స్టేట్ టోర్నెమెంట్ సూర్యపేట్‌లో నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం గుడిమల్కాపూర్ ఉషోదయా కాలనీలోగల ప్రముఖ విద్యా సంస్థ వివేకానంద హైస్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థినులు సూర్యపేట్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రయీస్ ఫాతీమా,టీచర్ల బృందంకల్సి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొన్న విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సబ్ జూనియర్ టోర్నమెంట్‌లో తమ సత్తాను చాటి,అవార్డును సాధించి,పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలబెట్టాలని వారు ఆకాంక్షించారు.

## ఏసీపీ శ్రీనివాసరావును అభినందించిన శక్తి పురం పారిశ్రామికవేత్తలు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కూకట్ పల్లి ఏసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును పలువురు పారిశ్రామికవేత్తలు అభినందించారు. శక్తిపురం ప్రశాంతినగర్ పారిశ్రామిక వాడ సంఘ సభ్యులు శీరం జగ్గారావు ఆధ్వర్యంలో బండి మధుసూదనరెడ్డి ల సారధ్యంలో ఏసీపీ శ్రీనివాసరావుకు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మహదేవయ్య, ఆకృాఎతి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, సంతోష్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20న ఇందిరా పార్కులో ఆదివాసీల మహా ధర్నా

## ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నేతల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల ఇంటి స్థలాలకు పట్టాలు మరియు నీళ్లు, కరెంటు, విద్య ,వైద్యం ,రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఫిబ్రవరి 20న ఇందిరా పార్కులో తాము తలపెట్టిన మహా ధర్నాకి ఆదివాసీలు వేలాదిగా తరలి రావాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నేతలు పిలువునిచ్చారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో తుడుం దెబ్బ నేతలతో కలిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి మనోజ్ లు మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం ,బట్టి సావర్ గ్రామంలోని సర్వేనెంబర్ 72/202 72/23లలో 460 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని అన్నారు. ఈ భూమిలో 2043 మంది నిరుపేద ఆదివాసీలకు జీవో నెంబర్ 58 ప్రకారం ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు. ఈ భూమిని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు రెవిన్యూ అధికారులు ,రాజకీయ నాయకులతో కుమ్మక్కై లేఔట్లు వేసి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. మరణించిన సర్పంచ్ గంగన్న పేరుతో తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లలో వ్యాపారం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఈ భూమిలో తాము 2007 నుంచి 2013 వరకు గుడిసెలు వేసుకొని నివసిస్తుండగా, తమపై ఆనాటి ప్రభుత్వ పెద్దలు దౌర్జన్యాలకు పాల్పడి తమ ఇండ్లను కూల్చివేశారు అని తెలిపారు. నాటి నుంచి తాము అద్దె ఇంట్లో ఉంటున్నామని చెప్పారు. తమ భూములకై 2023 అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ ప్రగతి భవన్ వరకు పాదయాత్రకు పిలువునిచ్చామని అన్నారు. ఈ నేపథ్యంలో తమను ఆర్మూరు వద్ద పోలీసులు అరెస్టు చేసి బస్సుల్లో ఎక్కించుకొని అదిలాబాద్ జిల్లా కేంద్ర శివారులో వదిలేసి వెళ్లిపోయారని అన్నారు. ఈ ఘటనతో వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు అదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా చేయగా అడిషనల్ కలెక్టర్ వచ్చి తమను ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి తమ డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నేటికీ పరిష్కారం కాలేదని వాపోయారు. కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించుకొని తమ ఇంటి స్థలాలను తమకు ఇవ్వడంతో పాటు వాటికి నీళ్లు, కరెంటు, విద్యా ,వైద్యం, రోడ్డు సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్లు నిర్మించుకొనుటకు రూ 5 లక్షల నగదును కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. లేకుంటే త్వరలో ఆదివాసీలను కలుపుకొని తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో అది లాబాద్ జిల్లా అధ్యక్షులు పుర్క బాబురావు ,అదిలాబాద్ మండల అధ్యక్షులు కేశవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమ్రావు, దినేష్ ,రమేష్, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవుల పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చి సంఘ సభ్యులైన దళిత క్రైస్తవుల పైన దాడి చేసిన మాజీ సర్పంచ్ మరియు ఆర్ఎస్ఎస్ సభ్యులను కఠినంగా శిక్షించాలని క్రిస్టియన్ డెమొక్రటిక్ మూమెంట్ ఫౌండర్ ప్రెసిడెంట్ పిఏ మెల్కీ సెదక్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘ సభ్యులతో కలిసి వారు మాట్లాడారు... ముందస్తు ప్రణాళిక ప్రకారమే జన్వాడ గ్రామ సర్పంచ్ దళిత క్రైస్తవుల పైన దాడి చేశాడని అన్నారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. మెథడిస్ట్ చర్చ్ ను ఆనుకొని రోడ్డు వేయొద్దని, పాత పద్ధతిలోనే సిసి రోడ్డు వేయాలని క్రైస్తవ సోదరులు సర్పంచ్ కు విజ్ఞప్తి చేశారని అన్నారు. కానీ దురుద్దేశం కలిగిన గ్రామ సర్పంచ్ ఆర్ఎస్ఎస్ సభ్యులను కలుపుకొని పథకం ప్రకారం దాడి చేశారని వాపోయారు. స్త్రీలు, పిల్లలు, పెద్దలు ,యవ్వనస్తులు అని చూడకుండా కర్రలు, ఇనప రాడ్లు, రాళ్లతో వందల సంఖ్యలో ఉన్న తన అనుచరులతో జైశ్రీరామ్ అంటూ దాడి చేశారని పేర్కొన్నారు. చర్చ్ ను విధ్వంసం చేయటమే కాకుండా సిలువ గుర్తును కూడా ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ముగ్గురు వ్యక్తులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా మిగిలిన పదిమంది ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారని వివరించారు. తాము గ్రామాన్ని సందర్శించి క్రైస్తవ సోదరులకు ధైర్యం చెబుదామంటే పోలీస్ అధికారులు సదరు గ్రామములోనికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వెల్లడించారు. కనుక ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి, డిజిపిల ను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై డీజీపీ కఠిన చర్యలు తీసుకొని దళిత క్రైస్తవులకు రక్షణ కల్పించాలని పిఏ మెల్కీ సేదెక్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రెవరెండ్ రెనాల్ట్ వెస్లీ,ఆర్గనైజర్ ఆల్బర్ట్ కురేసి ,ప్రేమ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## 'మంతెన'కు అరుదైన గౌరవం..

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ :



వరల్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పీస్ ఇండియా కోఆర్డినేటర్గా డా.మంతెన దామోదరాచారిని నియమించారు.అనువాదకుడు,కవి,ఇంగ్లీష్భాషా పండితుడు మంతెన దామోదరాచారిని వరల్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్గా నియమించింది.వరల్డ్ ఐకాన్ ఆఫ్పీస్ అవార్డు 2018న ఈ సంస్థ చే మంతెన అవార్డును పొందారు.తెలంగాణపోయిట్రీఫోరం వ్యవస్థాపక ఛైర్మెన్గా డా.మంతెన దామోదరాచారి ఆంగ్ల సాహిత్యవ్యాప్తికి విశేష కృషిచేస్తున్నారు. ఈమేరకు డా.మంతెన ఓ ప్రకటనలో తెలుపుతూ హర్షం వ్యక్తం చేసారు.

## కూకట్పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు నియమించడం హర్షదాయకం దరువు అంజన్న



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి ఏసీపీగా శ్రీనివాసరావు పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగాకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఓయూ జేఏసీ చైర్మన్ దరువు అంజన్న. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దరువు అంజన్న మాట్లాడుతూ గత 13 సంవత్సరాల క్రితం శ్రీనివాసరావు ఇక్కడ సీఐ పని చేశారని ఆ సమయంలో పేదల పక్షాన నిలిచి వారికి రక్షణ కల్పించాడని ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించాడని అన్నారు. శ్రీనివాసరావు ప్రజల మనిషని కొనియాడారు అటువంటి మహోన్నత వ్యక్తి మన ప్రాంతానికి ఏసీపిగా రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: రథ సప్తమి సప్తమి వేడుకలు ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవార్లను దర్శించుకొని, అష్టలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం నిర్వాహకులు వారిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఏనుగు జంగారెడ్డి, రెడ్డి వున్న గణేష్ నేత, బండి మధుసూదన్ రావు, దేవాలయం చైర్మన్ సోమ సురేష్, జనరల్ సెక్రెటరీ గంప జగన్, ట్రెజరర్ ఐయిత అంజయ్య, నాయకులు తలాటి రమేశ్ నేత, బొడ్డుపల్లి మహేందర్, పందుల వెంకటేష్ గౌడ్, ఎన్ఎస్ యుఐ శివ, పవన్, రోహిత్, విప్లవ రెడ్డి, సంతోష్, నగేష్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



కూకట్ పల్లి నూతన ఏసీపిగా కే శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శక్తిపురం ప్రశాంతినగర్ పారిశ్రామిక వాడ సంఘ సభ్యులు శీరం జగ్గారావు, బండి.మధుసూదనరెడ్డి, మహదేవయ్య, ఆకృాఎతి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, ఆంజనేయులు, సంతోష్ రెడ్డి, మల్లారెడ్డి లు ఏసేపిని మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.




కూకట్ పల్లి నూతనంగా ఎసిపి గా శ్రీనివాస్ రావు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా నవ తెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షులు ఈ.పవన్ కుమార్ ఏసిపిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి 100 నోట్ బుక్ లు , 100 పెన్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి . సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి ఏసీపి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రావు కు కెపిహెచ్బి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు మగుద్దమ్ , బచ్చు నాగమల్లేశ్వరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి ఏసీపీగా కే శ్రీనివాసరావు నూతనంగా బాధితులు చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా ఆధ్వర్యంలో ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



కూకట్ పల్లి ఏసీపీ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస రావు ని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్ స్సి విభాగ అధ్యక్షులు బొట్టు విష్ణు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో రాస్తారోకో



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో బాచుపల్లి మెయిన్ రోడ్ బొల్లారం చౌరస్తాలో నిరసన ర్యాలీ, రాస్తారోకో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియు, ఏఐసిటియు నాయకులు, కె. యేసు రత్నం, వి.కోటేశ్వరరావు, ఎం.చంద్రశేఖర్, వై. రాంబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మద్దతు విధానాలను ప్రతిఘటించే పద్ధతుల్లో ఈరోజు దేశవ్యాప్తంగా సమ్మె గ్రామీణ బంద్ లో కార్మికులు రైతాంగం వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని నిర్వహిస్తున్నారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిందని అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించట్లేదని ఎద్దేవా చేశారు. భారత్ వెలిగిపోతుంది అచ్చా దిన్ ఆయేగా విశ్వగురు ఆత్మ నిర్భర్ భారత్ మేకిన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఒరడగడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని తెగ నమ్ముతుందని సహజ వనరులను కార్పొరేట్లకు ధారాధత్తము చేస్తుందన్నారు. సమ్మె హక్కులను కాలరాస్తున్నారని, కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులను పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే పద్ధతుల్లో తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొద్దో గొప్పో ఉపాధి దొరుకుతుందంటే అది ప్రజా పోరాటాలతో పాటు పార్లమెంట్లో వామపక్షాల కృషి వల్ల వచ్చిన ఉపాధి హామీ పథకం వల్లనే అన్నారు. ప్రతి వ్యక్తికి 200 రోజుల పని రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్ను ఖాతర్ చేయడం లేదన్నారు. దళితులు గిరిజనులు బలహీన వర్గాలు 40 సంవత్సరాల నుండి కొనసాగుతున్న స్కీములను బలోపేతం చేయడం లేదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర నిర్ణయించే విధంగా చట్టబద్ధత కల్పించాలన్నారు. మూడు రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సుదీర్ఘకాలంగా సంయుక్త కిసాన్ మోర్చా చేస్తున్న డిమాండ్ ను పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తూనే ఉందన్నారు. కార్పొరేట్ మతోన్మాద శక్తుల వైఫల్యాలు ప్రజల రోజు వారి సమస్యలను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ బిజెపి తన ఎజెండాను ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. నిరుద్యోగం ధరల పెరుగుదల పేదరికం ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుండి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తి ఇప్పుడు రామాలయం నిర్మాణం ప్రారంభోత్సవం అక్షింతల పంపిణీ కార్యక్రమానికి ముందుకు తెచ్చింది అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే ఇలాంటి స్వార్థపూరిత ప్రయత్నాలు చేస్తుందని, కార్మికులు రైతులు కూలీలు సాధారణ ప్రజానీకం అర్థం చేసుకుని ప్రతిఘటించాలని ఈ సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా అన్ని వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని నిరూపిస్తున్నారని అన్నారు. ఇకనైనా బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజల జీవన పరిస్థితుల మెరుగుదలపై, దేశ సౌభాగ్యం కోసం, సౌభ్రాతృత్వం కోసం, ఆర్థిక స్వావలంబన కోసం భారత రాజ్యాంగాన్ని లౌకిక వాదాన్ని పటిష్టం చేసే దానికి కృషి చేయాలని తెలియజేశారు. ఏఐటియుసి నాయకులు పాలబిందెల శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు వి.శ్రీనివాస్, పి.ఎంఎన్ రెడ్డి, పి.స్వామి, నారాయణ, ఆశి.యాదయ్య, మోహన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు బ్రహ్మానందం, కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను, కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం





చందానగర్,మేజర్ న్యూస్ : కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా గ్రామీణ భారత్ బంద్ కు మద్దతుగా శేరిలింగంపల్లి మండల పరిధిలోని సిఐటియు, ఎఐటియుసి, ఏఐయుటియుసి, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ అంబేద్కర్ విగ్రహం నుండి లేబర్ అడ్డ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కార్మికులు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు .కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని , కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ బిల్లులను రద్దు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వామపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బందును పాటిస్తున్నామని అందులో భాగంగా పెద్ద ఎత్తున ర్యాలీలు ధర్నాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక చట్టాలను కేవలం కార్పొరేట్ శక్తుల కోసం మాత్రమే తీసుకొచ్చిందని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రైతులు చేస్తున్న పోరాటానికి తమ కార్మిక సంఘాల తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు ప్రకటించారు.ఇప్పటికైన కార్మికులకు రైతులకు ఉపయోగపడే చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో కామ్రేడ్ లు చల్లా శోభన్, మాణిక్యం,కె. కృష్ణ, రామకృష్ణ, చందు యాదవ్, తుకారాం దానయ్య, నారాయణ తదితరులు మరియు అంగన్వాడీ కార్మికులు మున్సిపల్ కార్మికులు ఆటో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## కెనడా దేశంలో చనిపోయిన విద్యార్థి తండ్రిని పరామర్శించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః టోలిచౌకిలోని బాల్రెడ్డినగర్ కాలనీకి చెందిన షేఖ్ ముజాఫర్ అహ్మద్ కుమారుడు షేఖ్ ముజామిల్ అహ్మద్ (25)కెనడా దేశం కిట్చెనర్ సిటీ ఓంటారియోలోని కోనేస్టోగా కాలేజీ వాటర్లూ క్యాంపస్లో చదువుతున్న ముజాఫర్ అహ్మద్ కార్డియాక్తో మృతి చెందిన వార్తను తెలుసుకున్న కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్ శుక్రవారం మృతుడి నివాసానికివెళ్ళి,కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. బాలుడి శవాన్ని త్వరగా తల్లిదండ్రులకు అప్పగించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ప్రత్యేకంగా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డా. సుబ్రమణ్యం జైశంకర్కు తగిన లేఖను పంపడం జరిగిందని ఏమ్మెల్యే తెలిపారు.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్కు మెమోంటోఇచ్చి సత్కరించిన జస్మత్ పటేల్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నగరానికి విచ్చేసిన శుభ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డిలను లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ ఆర్.కె. జైన్లుకల్సి గోమాత మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోమాతను రాష్ట్ర మాతగా ప్రకటించేందుకు తగిన చొరవ తీసుకోవాలని వారు కోరారు.

ఇండ్లు కోల్పోయిన వారందరికి

# త్వరలో డబుల్ బెడ్ రూం

**- సికింద్రాబాద్ ఆర్డీఓ రవి -ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడి**



రహ్మత్నగర్ , మేజర్ న్యూస్.. డబుల్ బెడ్ రూముల నిర్మాణానికి తమ ఇండ్లు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి త్వరలో డబుల్ బెడ్ రూం అందే విధంగా చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఆర్డీఓ టీ.రవి స్పష్టం చేశారు. స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, ఖైరతాబాద్ ఎంఆర్ఓ మహ్మద్ నహీముద్దీన్ తో కలిసి ఆర్డీఓ రవి శుక్రవారం డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్హిల్స్లో పర్యటించారు. ఈ మేరకు ఎస్పీఆర్ హిల్స్లోని క్వారీ స్థలం అలాగే కమలానగర్లో నిర్మాణం అయిన డబుల్ బెడ్ రూములను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణం అయాన 210 డబుల్ బెడ్ రూములలో నేటికి 102 మందికి ఇండ్లు కేటాయించడం జరిగింది ఇంకొంత మంది తమకు ఇండ్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన వారి వివరాలను పరిశీలించి ఇండ్లు రాని వారిలో అర్హులైన ప్రతీ కుటుంబానికి త్వరలో డబుల్ బెడ్ రూం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్వారీ స్థలం కోసం మాట్లాడుతూ కబ్జాకు గురి కాకుండా ఇప్పటికే ఫెన్సింగ్, అవసరమైన చోట కంపౌండ్ వాల్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ స్థలం పరిరక్షణలో భాగంగా ఆఆ స్థలాలలో త్వరలో బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎన్.రెడ్డి మాట్లాడుతూ గత 8 యేండ్ల నుండి న్యాయం జరుగుతందని ఎదురు చూసి కమలానగర్ లబ్ధిదారులు నిరసన కార్యక్రామాలకు పూనుకుంటున్నారు. ఈ సమస్యకు త్వరలో పరిష్కారాం చూపాలన్న తలంపుతో వారి ఆవేదనలను నేడు ఆర్డీఓ దృషికి తీసుకెల్లడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజా పాలనలలో భాగంగా వెంటనే ఆర్డీఓ స్పంధించి ఇక్కడ పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు డబుల్ బెడ్ రూం లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించడం నాతో పాటు ఇండ్లు రాని వారికి ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని తెలియజేస్తు త్వరలో మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే కలెక్టర్ దృష్టికి తీసుకవెల్లి సాధ్యమైనంత త్వరలో వీరి సమస్యకు పరిష్కారం లభించే విధంగా కృషి చేస్తానని సీఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# అపార్ట్ మెంట్ మెయింటినెన్స్‌కు బలమైన చట్టం తీసుకురావాలి

**- నివాసితుల వద్ద వసూలు చేసిన డబ్బులు ఇష్టానుసారంగా ఖర్చులు - అపార్ట్ మెంట్‌లలో మెయింటెనెన్స్ పేరుతో అవినీతి - ఇటు ఫ్లాట్ ఓనర్లు నష్టపోతున్నారు - అటు అసోసియేషన్ పేరుతో చట్టాలను ఉల్లంఘిస్తున్నారు - అపార్ట్ మెంట్ మెయింటెనెన్స్ యాక్ట్ తీసుకురావాలి, తద్వారా అవినీతి తగ్గుతుంది -సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు లేఖ**



కె.పి.హెచ్.బీ. కాలనీ, మేజర్ న్యూస్: అపార్ట్ మెంట్ సము దాయాల మెయిం టనెన్స్ కి ఒక బలమైన చట్టం తీసుకురావాలని కోరుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఎంకు ఆయన ఓ లేఖను ఫాక్స్ ద్వారా పంపారు. పట్టణీకరణ నేపథ్యంలో నగరాలలో, పట్టణాలలో అపార్ట్ మెంట్ సముదాయాలలో, విల్లాలలో నివసించే వారు రోజు రోజుకీ పెరుగుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో నివసించేవారు రోజురోజుకు పెరుగుతున్నారని, అపార్ట్ మెంట్ లలో ఎక్కువ నివాసం ఉంటున్నారని సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. నివాసితుల సమిష్టి సౌకర్యాల కోసం ఒక సొసైటీ ఏర్పాటు తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని, ఆ సొసైటీ పటిష్టమైన చట్టపరిధిలో ఉండాలని సూచించారు. అపార్ట్ మెంట్ యాక్ట్ ప్రకారం కో ఆపరేటివ్ సొసైటీ లో నివాసితుల మెయింటనెన్స్ సంఘాలు కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని అపార్ట్ మెంట్ యాక్ట్ చెబుతున్నదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించే ప్రతి వారికి

ఆ సొసైటీ జవాబుదారీగా ఉండాలని, ప్రస్తుత అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాల విధానం అనేక సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నదని పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ లో నివసిస్తూ మెయింటనెన్స్ చెల్లించే వారికి సరి అయిన సమాధానం చెప్పే వాతావరణం కనిపించడం లేదన్నారు. అపార్ట్ మెంట్ సొసైటీలు నేడు సమాజ సేవకుల చేతుల్లో కాకుండా,.కొంతమంది పెత్తందార్ల చేతిలో బందీ అయినదని వినతి పత్రంలో వివరించారు. మెయింటనెన్స్ చెల్లించేవారు మౌనంగా బాధపడుతూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తొమ్మిది నుండి పది కోట్ల రూపాయల పైనే లావాదేవీలు జరుగుతున్నా అపార్ట్మెంట్ మెయింటనెన్స్ సంఘాల కు చట్టబద్దత లేదని, చట్టబద్దత లేని విషయం అడిగేవారు లేరు. అడిగినా చెప్పేవారు లేరన్నారు. యావరేజ్ రోజు వారి ఖర్చు రెండు లక్షల కి మించి వున్నా కూడా మెయింటనెన్స్ చెల్లించే వారికి ఆ ఖర్చుల వివరాలు తెలియవని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు.రోజు వారి క్యాష్ బుక్ బ్యాలెన్స్ ఎంతో,.ఓపెనింగ్ బ్యాలెన్స్ ఎంతో ,క్లోజింగ్ బ్యాలెన్స్ ఎంతో, రోజువారీ జమా ఖర్చులెంతో మెయింటనెన్స్ చెల్లించే వారికి తెలియదు. అడిగినా చెప్పరని లేఖలో పొందుపరిచారు. క్యాష్ బుక్ మెయింటైన్ చేయడం ప్రతి సొసైటీ కి చట్టపరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. క్యాష్ బుక్ అనేది మెయింటెనెన్స్ చెల్లించే వారి పబ్లిక్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు..సంవత్సరానికి ఒకసారి జనరల్ బాడీ సమావేశంలో గుండుగుత్తా స్టేట్మెంట్ ఇస్తారు. 365 రోజుల్లో ఖర్చుపెట్టిన కోట్లాది రూపాయలు సద్వినియోగ ఖర్చులేమిటి, దుర్వినియోగ ఖర్చు లేమిటి అనేది జనరల్ బాడీ మీటింగ్ లో తెలుసుకోవడం,అడగడం మెయింటనెన్స్ చెల్లించే వారికి సాధ్యమేనా? అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలు, మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాల కన్నా సొసైటీ పెత్తందారుల ప్రయోజనాలకే అడ్డాగా మారిందని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. అపార్ట్ మెంట్ మెయింటనెన్స్ సంఘాలలో జరుగుతున్న అవకతవకలను అరికట్టి మెయింటనెన్స్ చెల్లించే వారి ప్రయోజనాలను కాపాడే పటిష్టమైన అపార్ట్మెంట్ మెయింటెనెన్స్ యాక్ట్ తీసుకురావలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. ఆ యాక్ట్ లో కో– ఆపరేటివ్ అధికారులే కాకుండా సంఘాల అవకతవకలను అరికట్టే అధికారం జిల్లా కలెక్టర్ కు, పోలీస్ శాఖ వారికి మెయింటనెన్స్ చెల్లించే వారి ఫిర్యాదులపై విచారించి తగు చర్యలు తీసుకునేటట్లు చట్టంలో పొందుపరచవలసినదిగా ముఖ్యమంత్రి కీ రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

# బిఎస్‌పి పేరుతో క్రైస్తవ మాఫియా సాగిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్..!

**- విశ్వహిందూ పరిషత్ ఘాటు విమర్శ -ప్రవీణ్ కుమార్ పాస్టరా..? లేక నాయకుడా..? -అక్రమంగా అరెస్టు చేసిన భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి -క్రైస్తవులుగా కొనసాగుతూ ఎస్సి సర్టిఫికెట్‌తో లబ్ధి పొందుతున్న వారి సర్టిఫికెట్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ -శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ.. విద్వేషాలు సృష్టిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేయాలి -అక్రమ కేసులను నిరసిస్తూ మోకిలా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి తీరుతాం**

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బహుజన్ సమాజ్ వాది పార్టీ పేరుతో మాజీ పోలీసు అధికారి అర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రాజకీయం చేస్తున్నాడా..? లేక క్రైస్తవ మత ప్రచారం చేస్తూ పాస్టర్ గా కొనసాగుతున్నాడా..? అని విశ్వహిందూ పరిషత్ ప్రశ్నిస్తోంది. తను ఉద్యోగం చేసినన్ని రోజులు హిందూ ధర్మంపై విపరీతమైన దాడి చేసి, క్రైస్తవ మతమార్పిడికి బీజాలు వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. ప్రస్తుతం బహుజన సమాజ్ వాది పార్టీని అడ్డం పెట్టుకొని హిందూ ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ఆరోపించింది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో జరిగిన గొడవలను రెచ్చగొడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రోడ్డు నిర్మాణం పనుల సందర్భంగా క్రైస్తవ మాఫియా కావాలని హిందువులపై దాడికి దిగబడుతుందని విమర్శించారు. అసలు క్రైస్తవులుగా కొనసాగుతున్న వ్యక్తులు ఎస్సీలుగా చెప్పుకోవడం సరికాదని, అది రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేశారు. ఎస్సీ సర్టిఫికెట్ పేరుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొనసాగిస్తున్న క్రైస్తవులను వెంబడే గుర్తించి వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుంది. చర్చి కోసం పోరాడుతున్న ఎస్సీలు ఎవరైతే ఉన్నారో వారందరి సర్టిఫికెట్లను రద్దు చేసి బీసీ సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. అందుకు కలెక్టర్ ను కోరుతామని చెప్పారు. వాళ్ల సర్టిఫికెట్ రద్దు కోసం ఇంతకు మించిన పెద్ద ఎవిడెన్స్ ఇంకొకటి లేదని తేల్చి చెప్పారు. అమాయక హిందువుల ఇళ్లలోకి చొరబడి దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులను నమోదు చేసి అన్యాయంగా అరెస్టు చేస్తున్న పోలీసులు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని విధ్వంసాలకు పాల్పడుతున్న క్రైస్తవ మాఫియాను అడ్డుకొని తీరుతామని.. వారిని రెచ్చగొడుతూ హిందువులపై ఉసుగొలువుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బహుజన్ సమాజ్ వాద్ పార్టీ నీ అడ్డం పెట్టుకొని క్రైస్తవ మతమార్పిడికి పాల్పడుతున్న వ్యక్తిపై ఆ పార్టీ జాతీయ నేత మాయావతి కూడా దృష్టి సారించాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం రాత్ర నుంచి



అన్యాయంగా అరెస్టు చేసిన బజరంగ్ దళ్ కార్యకర్తలను వెంబడి విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. భాగ్యనగర్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉన్నటువంటి బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు. అరెస్టు చేసి గృహ నిర్బంధించినటువంటి కార్యకర్తలను వెంబడే వదిలిపెట్టాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమని నేతలు హెచ్చరించారు. ఎంతటి నిర్బంధాలు కొనసాగిన మోకిలా పోలీస్ స్టేషన్ ను ముట్టడించి తీరుతామని స్పష్టం చేశారు.

# 18న మహతీ సాహితీ కవి సంగమం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః మహతీ సాహితీ సంగమం కార్యక్రమం రవీంద్రభారతిలో ఈనెల 18న ఉ.10గం–సా.5గం.లవరకు నిర్వహించనున్నారు. డా.ఏనుగు నర్సింహారెడ్డి,నాళేశ్వరం శంకరం, డా.మామిడి హరిక్రిష్ణ, మేక రవీంద్ర, సాధనాల వెంకటస్వామి అతిథులుగా హాజరవుతారు.పి.వేణుగోపాలరావు, దాసరి చంద్రమౌళి,మహాలక్ష్మి,కొమరగిరి గీతాశైలజ,డా.అడిగొప్పల సదయ్య,మోహన్‌రావులు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు.ఈమేకు సదయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పుస్తకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు.

# హలీమ్‌ను ముందుగానే అందిస్తున్న ప్యారడైజ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత హైదరాబాదీ బిర్యానీ పారడైజ్ బిర్యానీ, హైదరాబాద్ భోజన ప్రియులు ఎంతగానో ఇష్టపడే ప్రత్యేకమైన పారడైస్ హలీంను అందించడానికి సిద్ధమైంది. వినియోగదారులు తమ ఇష్టమైన హలీమ్‌ను అన్ని ప్యారడైజ్ అవుట్‌లెట్‌ల నుండి డైన్–ఇన్‌లు, టేక్–అవేలు, జొమాటో, స్విగ్గి, ప్యారడైజ్ బిర్యానీ యాప్ వంటి డెలివరీ భాగస్వాముల ద్వారా ఆస్వాదించవచ్చు. ఇది దేశవ్యాప్తంగా వివేచనాత్మకమైన అంగిలితో ప్రతిధ్వనిస్తుంది. మటన్ హలీమ్ ధర రూ .269/–, చికెన్ హలీమ్ రూ .219/–. ఫ్యామిలీ ప్యాక్‌లు కూడా తగ్గింపు ధరలకు లభిస్తాయి.ప్యారడైజ్ సిఈఓ గౌతమ్ గుప్తా మాట్లాడుతూ అందరికి ఇష్టమైన హలీమ్‌ను తిరిగి తీసుకురావడం పట్ల మేము సంతోషిస్తున్నామనీ అందుబాటు ధరలలో మటన్, చికెన్ హలీమ్ లను అందజేస్తున్నాము. ప్యారడైజ్‌కు ప్రసిద్ధి చెందిన అసమానమైన రుచి, నాణ్యతను అందించడంపై మా దృష్టి ఉంటుందనీ, అయితే అనుకూలమైన మార్గాలను అందిస్తోందనీ అన్నారు.ప్యారడైజ్ సిఓఓ సిద్ధార్థ్ అరోరా మాట్లాడుతూ ప్యారడైజ్‌లో హలీమ్ మా కస్టమర్లకు అందించే ఆనందాన్ని మేము అర్థం చేసుకున్నామనీ, వివిధ ప్యాక్ సైజులు, కాంబోలు, అనుకూలమైన ఆర్డర్ ఎంపికలతో, ఈ అనుభవాన్ని మరింత ఆనందదాయకంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామనీ అన్నారు.ప్యారడైజ్ ఆసియా ఫుడ్ కాంగ్రెస్‌లో రెస్టారెంట్ సర్వింగ్ ది బెస్ట్ బిర్యానీ అవార్డును, ఇండియా ఫుడ్ ఫోరమ్‌లో గోల్డెన్ స్పూన్ అవార్డును, రెస్టారెంట్ క్యూఎస్ఆర్ కేటగిరీలో ఇండియాస్ రిటైల్ ఛాంపియన్స్ అవార్డును కూడా గెలుచుకుంది. కొన్ని సంవత్సరాలుగా వారు తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్స్, జిహెచ్ఎంసి , టైమ్స్ ఫుడ్ అవార్డు, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల నుండి అనేక ప్రశంసలు, పురస్కారాలను గెలుచుకున్నారు.

# శ్రీలంకలోని మతపరమైన ప్రదేశాలను సందర్శించిన భారత హైకమిషనర్





హైదరాబాద్, మేజర్ న్యూస్: శ్రీలంకలోని భారత హైకమిషనర్ సంతోష్ ఝూ ఉత్తర ప్రావిన్స్‌లో తన పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అనేక మతపరమైన ప్రదేశాలను సందర్శించారు. రెండు దేశాల మధ్య సత్సంబంధాల కోసం ప్రార్థించారు. హైకమిషనర్ రామసేతును సందర్శించారు.భారతదేశం నుండి మంజూరు చేసిన సహాయంతో పునరుద్ధరించ బడిన ఆలయాన్ని కూడా సందర్శించారు. అతను భారతదేశం యాత్రికుల కోసం మౌలిక సదు పాయాలను విస్తరిస్తున్న ప్రసిద్ధ స్థానిక చర్చిని సందర్శించాడు.వాణిజ్య సంబంధాలతో పాటు, భారతదేశం – శ్రీలంక పురాతన కాలం నుండి బలమైన సాంస్కృతిక, మతపరమైన సంబంధాల యొక్క సుదీర్ఘ చరిత్రను కలిగి ఉన్నాయి. భారతీయ హైకమిషనర్ యొక్క ఈ మతపరమైన పర్యటన రెండు దేశాల మధ్య ఈ పురాతన భాగస్వామ్య వారసత్వాన్ని మరింత బలోపేతం చేసింది.కొలంబోలోని భారత హైకమిషన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'యెక్స్'లో ఇలా వ్రాస్తూ, హై కమిషనర్ సంతోష్ ఝూ తన ఉత్తర ప్రావిన్స్‌లో చారిత్రక మధు చర్చిలో ఆశీర్వాదం తీసుకోవడం ద్వారా తన పర్యటనను ప్రారంభించారు. అతను ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించాడు. భారతదేశం నుండి శ్రీలంక చర్చికి వచ్చే యాత్రికుల కోసం భారతదేశం మౌలిక సదుపాయాలను విస్తరిస్తోంది.భారతదేశం– శ్రీలంక మధ్య భాగస్వామ్య వారసత్వం, బలమైన సాంస్కృతిక బంధాలను అండర్లైన్ చేస్తూ, హైకమిషనర్ సంతోష్ ఝూ రామసేతును సందర్శించారు. భారతదేశం– శ్రీలంక సంబంధాల ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థించారు అని హైకమిషన్ మరొకటి రాసింది.భారతదేశం నుండి మంజూరు చేసిన సహాయంతో పునరుద్ధరించబడిన పురాతన తిరుకేతీశ్వరం ఆలయంలో హైకమిషనర్ ప్రార్థనలు చేశారని ఇండియన్ మిషన్ తెలిపింది.